## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



కడ్తాల్: కడ్తాల్‌లో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, మే 11 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీలు దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేశ్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారాన్ని హోరెత్తించాయి. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికెళ్లి కారు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించిన ర్యాలీల్లో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ బూటకపు హామీలు నమ్మి ఒకసారి మోసపోయిన ప్రజలు మరోసారి నమ్మేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. స్థానికుడు, విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ నర్సింహ, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, లలిత, లక్ష్మణ్‌నాయక్, నరోత్తంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, లాయక్‌అలీ, రాఘవచారి, శేఖర్‌యాదవ్, నర్సింహ, మహేశ్, నాగార్జున్, జగన్, కృష్ణ, అంజి, ఇర్షాద్, శ్రీనివాస్, పాండు, రవి, సురేశ్, గణేశ్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటు వేయాలి

**ఆమనగల్లు** : బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని 13 పంచాయతీలతో పాటు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్‌రావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంపీటీసీ సభ్యుడు కుమార్, మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, కౌన్సిలర్ రాధమ్మ, మాజీ సర్పంచ్ సాలయ్య, మాజీ ఎంపీటీసీ జంగయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘు, ఖలీల్, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి , చంద్రూనాయక్, యాదగిరి, నాయకులు ప్రసాద్, వెంకటేశ్, గణేశ్, శివ, గోపి, కొప్పు కుమార్, నరేందర్, సురేశ్, ఆశోక్, బాలరాజు, మహేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు మున్సిపాలిటీలోని సంకటోనిపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపాలిటీ కౌన్సిలర్ రాధమ్మ



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ నీలం శ్వేత



ఇబ్రహీంపట్నం రూరల్ : రాయపోల్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి

# చివరి రోజు.. అదే జోరు

- చివరిరోజు రోడ్‌షోలు, బైక్ ర్యాలీలు
- ప్రచారంలో హోరెత్తించిన బీఆర్ఎస్
- కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపు



భారీగా తరలివచ్చిన జనంతో జన సందోహంగా మారిన రాయపోల్ ప్రధాన చౌరస్తా

ఇబ్రహీంపట్నం, మే 11 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగిసింది. చివరిరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారంతో హోరెత్తించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ కల్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో భారీ మోటర్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు నీలం శ్వేత, అల్వాల జ్యోతి ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు.

**నమ్మిన ప్రజలను నట్టేటముంచిన కాంగ్రెస్**

ఇబ్రహీంపట్నంరూరల్, : ఆరు గ్యారెంటీల పేరిట అందమైన హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మిన ప్రజలను నట్టేట ముంచిందని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని రాయపోల్‌లో నిర్వహించిన భారీ రోడ్‌షోలో ఆయన ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాయమాటలతో మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీకి తగు రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. పలు గ్రామాల్లో ఉపాధి పనులు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని దండుమైలారం, కప్పాడు, ముకునూరు, నెర్రపల్లి, పోల్కంపల్లి, నాగన్‌పల్లి, ఉప్పరిగూడ, పోచారం, ఎలిమినేడు, చర్లపటేల్‌గూడ, తులేకలాన్, తుర్కగూడ, కర్ణంగూడ గ్రామాల్లో చివరిరోజు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ రోడ్‌షోకు అధిక సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీశైలం, జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బల్వంత్‌రెడ్డి, రాంరెడ్డి, నాయకులు బాలుగౌడ్, ఈశ్వర్, నర్సింహ, రాజు, యాదయ్య, ప్రసాద్‌గౌడ్, శ్రీదర్‌రెడ్డి, శివారెడ్డి, సురేందర్, లక్ష్మన్, నర్సింహ, సుధాకర్‌గౌడ్, అశ్రత్, మున్నావర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దఅంబర్‌పేట్‌లో దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బైకుర్యాలీ

**విస్తృతంగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

యాచారం : మండలంలో బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎంలను ప్రదర్శిస్తూ ఈవీఎం మిషన్‌పై 2వ నంబర్‌పై నొక్కి కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌గౌడ్, భాషా, యాదయ్య, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాచారం: కుర్మిద్దలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఈతకు వెళ్లిన విద్యార్థి క్వారీ గుంతలో గల్లంతు



నితిన్(ఫైల్)

షాద్‌నగర్, మే 11 : వేసవి సెలవుల్లో సరదాగా స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ ఇంటర్ విద్యార్థి క్వారీ గుంత లో పడి గల్లంతైన విషాద ఘటన కేశంపేట మండలం పుట్టొనిగూడ పంచాయతీ పరిధిలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కంకర్రాల తండాకు చెందిన నితిన్ (17) ఇంటర్ విద్యార్థి. తోటి స్నేహితులతో కలిసి పుట్టొనిగూడ సమీపంలో ఉన్న క్వారీ గుంతలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశత్తు గుంతలో మునిగి గల్లంతయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తోటి స్నేహితులు జరిగిన ఘటనను నితిన్ కుటుంబ సభ్యులకు తెలిపారు. క్వారీ గుంత వద్దకు వచ్చిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు నితిన్ ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈత గాళ్లతో గాలిస్తున్నారు. అప్పటివరకు కండ్ల ముందు ఉన్న నితిన్ ఆకస్మత్తుగా నీటి గుంతలో గల్లంతు కావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సమాజ సేవలో భాగస్వాములవ్వాలి



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, మే 11 : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని సాలార్‌పూర్‌కు చెందిన అంగోత్ గొట్యా, నార్లకుంట తండాలో బానోవత్ ఖిమ్మా శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ ఆయా గ్రామాల్లోని స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాధాకృష్ణ ట్రస్టు తరపున జడ్పీటీసీ రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియ, మాజీ ఎంపీపీ పంతూనాయక్, నాయకులు రమేశ్‌నాయక్, సంతోశ్, సేవ్యా, రాములు, శివరాం, జైపాల్, రవి, శ్రీను, జగన్, గోపాల్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను గెలిపించండి



చేవెళ్లరూరల్ : ఇబ్రహీంపల్లిలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి

చేవెళ్ల రూరల్, మే 11 : గ్రామాల్లో చివరి రోజు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ఊపందుకున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ మాజీ సీఎం కేసీఆర్ బలబర్చిన బీసీల ముద్దు బిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ఓట్లు అభ్యర్థించారు. శనివారం మండల పరిధిలోని పామెన, ఇబ్రహీంపల్లి, రేగడిఘనాపూర్, దామరగిద్ద గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, పామెన, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్‌లు మల్లారెడ్డి, మంజులాజంగారెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివనీలచింటూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్యా, మాజీ సర్పంచ్‌లు సులోచనాఅంజన్‌గౌడ్, వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మహేశ్, అబ్దుల్ ఘని, వెంకటేశ్, కౌకుంట్ల మాజీ సర్పంచ్ ఇనాయత్, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సత్యం, రాజు, రాఘవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్** : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్‌కు మద్ధతుగా ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని 41 పంచాయతీల్లో పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్, మాజీ ఎంపీటీసీసత్యం, పార్టీ నాయకులు శ్రీను, ముఖ్రంఖాన్, ఇమ్రాన్, విష్ణువర్ధన్‌రెడ్డి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లరూరల్: పామెనలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



షాబాద్: ప్రచారం నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్

# కారు గుర్తుకు ఓటెయ్యండి

- షాద్‌నగర్ నియోజకవర్గంలో గులాబీ శ్రేణుల ప్రచారం
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

షాద్‌నగర్‌టౌన్, మే 11: మనం కష్టపడి సాధించుకున్న తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలన్నా, మన కష్టాలు ఢిల్లీలో వినిపించాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ నరేందర్ ఓటర్లను కోరారు. మున్సిపాలిటీలోని 28వ వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దినేష్‌సాగర్, సత్యం, సందీప్, అభిలాష్, జ్ఞానేష్ పాల్గొన్నారు. 5వ వార్డు సోలీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్‌గౌడ్, రమేశ్‌యాదవ్, నరేందర్, వెంకటేశ్, ఆనంద్, కుమార్, ప్రవీణ్, రాజ్‌కుమార్, సోమ్లానాయక్, చందర్‌నాయక్, రవినాయక్, పురుషోత్తం, శ్రీహరి, శేఖర్, భాస్కర్, కృష్ణయ్య, శేఖర్, హరీశ్, చెన్నయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఊరూరా బీఆర్ఎస్ ప్రచారం**

షాద్‌నగర్‌రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

**చివరి రోజూ ఫుల్ జోష్**

కొత్తూరు : బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా కొత్తూరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని గ్రామాల్లో పార్టీ నాయకులు చివరి రోజూ ఫుల్ జోష్‌తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తీగాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మెండె కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పెంజర్లలో మండల ఉపాధ్యక్షుడు దామెదర్‌రెడ్డి, మల్లాపూర్ తండా మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్, గూడూరులో మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, ఎస్‌బీపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాండు, శ్రీశైలం, నర్సింహ, కృష్ణ , నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్యా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రెడ్యానాయక్, అశోక్‌యాదవ్, మహేందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెంజర్లలో ఇంటింటి ప్రచారంలో నాయకులు జైపాల్, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్, భీమయ్యా, శేఖర్ పాల్గొన్నారు. మల్లాపూర్ తండాలో లఖ్యానాయక్, మోహన్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి బీమ్లాల్‌నాయక్, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



షాద్‌నగర్‌టౌన్ : కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్



షాద్‌నగర్‌రూరల్: హాజిపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**కొత్తూరు మున్సిపాలిటీలో .**

కొత్తూరు, కొత్తూరు తండా, కుమ్మరిగూడ, ఫాతిమాపూర్‌లో మున్సిపల్ అధ్యక్షురాలు భగవద్గీత ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దేవందర్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, సోమ్లానాయక్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గోవింద్‌రెడ్డి, ఓంప్రకాశ్‌చారి, శ్రీను, రవి, శ్రీనుచారి, శ్రావణ్, యాదయ్య, ప్రమోద్, ప్రకాశ్, గోపి పాల్గొన్నారు.



కొత్తూరు మండలంలోని ఎస్‌బీపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మె సత్యనారాయణ

## ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం

- ఆయా కేంద్రాల్లో సిబ్బందికి అన్ని ఏర్పాట్లు
- పలు గ్రామాల్లో మాడల్ కేంద్రాలు
- సమస్యాత్మక గ్రామాల్లో అదనపు పోలీసు బందోబస్తు
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

మొయినాబాద్, మే 11 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13న జరుగనున్న ఎన్నికలకు అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. మొయినాబాద్ మండల పరిధిలో 61,043 మంది ఓటర్లు ఉన్నారు. 28 పంచాయతీలు, 9 అనుబంధ గ్రామాలు ఉన్నాయి. మొత్తం 65 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం తహసీల్దార్ గౌతంకుమార్ మండల పరిధిలోని అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శులు రంజిత్, సంధ్య, బీఎల్‌వో లక్ష్మి ఉన్నారు.

**మాడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు**

మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్, ఎతుబార్‌పల్లి గ్రామాల్లో అధికారులు మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అజీజ్‌నగర్‌లో యువ ఓటర్లు అధికంగా ఉండడంతో యూత్ మేనేజ్ పోలింగ్ స్టేషన్‌గా, హిమాయత్‌నగర్‌లో మహిళా ఓటర్లు అధికంగా ఉండడంతో ఉమెన్ మేనేజ్ పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. అలాగే ఎతుబార్‌పల్లిలో మాడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద స్వాగత తోరణాలు ఏర్పాటు చేయడంతో పాటు బూత్‌ల్లో గాలి బుగ్గలు, రంగు పేపర్లతో అలంకరించనున్నారు. ఓటర్లు పోలింగ్ బూత్‌లోనికి వెళ్లగానే మంచి వాతావరణం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**రెండు సమస్యాత్మక గ్రామాలు**

గత ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల సమీపంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిన అంశాలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని శ్రీరాంనగర్, హిమాయత్‌నగర్‌లను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. ఈ కేంద్రాల వద్ద అదనంగా పోలీసు భద్రతను పెంచనున్నారు. 200 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించనున్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలి



ఇబ్రహీంపట్నంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం, మే 11 : ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా శనివారం సాయంత్రం ఇబ్రహీంపట్నంలో సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో ఆత్మ విశ్వాసం నింపేందుకు, ఓటర్ల స్వేచ్ఛకు పూర్తి స్థాయిలో భరోసా కల్పించేందుకు సమస్యాత్మక గ్రామాల్లో రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సీఐ ఆంజనేయులు, ఎస్సైలు మైబేలి, రామకృష్ణ, నాగరాజు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.